దాన గుణానికి ప్రతీక రంజాన్

- భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ
- ఈద్గాలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు


ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్


దగ్గుబాడులో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లింలు

చీరాల టౌన్: ముస్లింల అతిపెద్ద పండగైన రంజాన్‌ను గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. దానగుణానికి ప్రతీక రంజాన్ అని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. ఈద్ పండుగను పురస్కరించుకొని చీరాల నవాబుపేట ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు కార్యక్రమాన్ని మత పెద్దలు నిర్వహించారు. ఈసందర్భంగా మతపెద్ద తన సందేశంలో ప్రతి ముస్లిం అల్లా చూచించిన మార్గంలో పయనించాలని, రంజాన్ ఉపవాస దీక్షలు చేసిన ప్రతి ఒక్కరూ ఇతరు పట్ల ప్రేమతో మెలగాలన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా హిందు, ముస్లింలు 'ఈద్ ముబారక్' అంటూ ఆలింగనం చేసుకున్నారు. రంజాన్ ప్రత్యేక నమాజుకు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ పాల్గొని నియోజకవర్గంలోని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు ఫాతిమా మొహిద్దీన్, కబీర్, మత పెద్దలు, ఈద్గా కమిటీ ప్రతినిధులు చీరాల, పేరాల ముస్లింలు పాల్గొన్నారు.

వేటపాలెం: స్థానిక పంచాయతీ కార్యాలయం దగ్గరలో గల ఈద్గా వద్దకు ముస్లింలు చేరుకుని సామూహిక ప్రత్యేక పార్థలు చేశారు. జామియా మసీదు (పెద్దమసీదు), చిన్నబజార్ మసీదు, కుందేరు రోడ్డు మసీదులో, రావూరిపేట శివారుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు

సందడి చేసిన చిన్నారులు..

యద్దనపూడి/కారంచేడు/చినగంజాం: రంజాన్ మాసం కఠిక ఉపవాస దీక్ష ముగించుకొని ముస్లింలు ఈద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి మసీదులకు, ఈద్గాలకు చేరుకొని సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తదుపరి పేదలకు ఫిత్రా దానాలు చేశారు.

ఈ సందర్భంగా మత పెద్దలు ఖురాన్ సారాంశాన్ని, రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు.

- మండలంలోని కారంచేడు, దగ్గుబాడు, ఆదిపూడి, కుంకలమర్రు, కొడవలివారిపాలెం, స్వర్ణ గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు.
- చినగంజాం, కడవకుదురు, గొనసపూడి, పెదగంజాం, సంతరావూరు తదితర గ్రామ పంచాయతీ పరిధిలో ముస్లింలు వారి సంప్రదాయ పద్ధతిలో పండుగను నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన చినగంజాంలో మసీదుపేట, ఇస్లాంపేటకు చెందిన ముస్లింలు కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్దకు అల్లా నామస్మరణతో ర్యాలీగా నడిచి వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు.
- మండల కేంద్రమైన ఇంకొల్లులోని జామియా మసీదు ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. అక్సా మసీదు, మక్కా మసీదు వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకొని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు.
- పర్చూరు ఇందిరా కాలనీలోని మక్కా మసీదు మౌలానా షేక్ అజీమ్ రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉప్పుటూరు, నాగులపాలెం, నూతలపాడు తదితర గ్రామాల్లోని ముస్లింలు ఈద్గాల వద్దకు చేరుకొని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ముతావల్లి, సికిందర్, బాజీ, మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ ఆదం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు..

మేదరమెట్ల/అద్దంకి/అద్దంకి రూరల్/జే.పంగులూరు/బల్లికురవ: ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే పండుగల్లో రంజాన్ ముఖ్యమైనది. కొరిశపాడు మండలంలోని ముస్లింలు మేదరమెట్ల అద్దంకి రోడ్డులో గల ఈద్గావద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

- జే.పంగులూరు మండల పరిధిలో రామకూరు, అలవలపాడు, పంగులూరు గ్రామంలోని నూతనంగా నిర్మించిన దర్గ వద్ద ముస్లింలు రంజాన్ ప్రార్థనలు చేశారు. చిన్నమల్లవరంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.
- ముస్లింలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఇమామ్‌లు ఆసీఫ్‌రజా, జాన్‌వలి అన్నారు. బల్లికురవ మండలం కొణిదెన వల్లాపల్లి, వైదన. వీ. కొప్పరపాడు, చెన్నుపల్లి, ముక్తేశ్వరం, కొమ్మినేనివారిపాలెం, బల్లికురవ, కోటావారిపాలెం, ఉప్పుమాగులూరు గ్రామాల్లోని ఈద్గాలను, మసీదులను ప్రత్యేకంగా అలంకరించారు.


వేటపాలెంలో ప్రార్థనల్లో ముస్లింలు


మేదరమెట్లలో ఈద్గా వద్ద ప్రార్థనల్లో ముస్లింలు


పంగులూరులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

యానాదులకు అండగా ఉంటా..


మాట్లాడుతున్న చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

- చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

వేటపాలెం: చీరాల నియోజకవర్గ పరిధిలో ఉన్న యానాదు (ఎస్టీ)లకు అండగా ఉంటానని చీరాల నియోజవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంటేష్ పేర్కొన్నారు. స్థానిక ఎస్టీ యానాది కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారికి అనే సంక్షేమ పథకాలు అందించిందని గుర్తుచేశారు. ఇళ్లు లేని యానాదులకు ఇంటి స్థలంతో పాటు ఇళ్లు మంజూరు చేయిస్తామన్నారు. యానాదుల జీవనం మెరుగు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్టీలు అన్ని విధాలుగా రాణించాలని కోరారు. అందుకు తమ సహకారం ఉంటుదని భరోసా ఇచ్చారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోడ్డు సుబ్బారావు, మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్, బట్ట శ్రీను, దంతం హనుమంతరావు, బట్ట రాంబాబు, రామకృష్ణ, కర్ణ లక్షారావు, కోటయ్య, పాలపర్తి శ్రీనివాసరావు, కర్ణ సాంబశివరావు, దావీదు, ఉమ్మిటి శివ, కర్ణ రమేష్, కర్ణ భాస్కర్ పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో అద్దంకిలో గెలుపు


గ్రామస్తులతో మాట్లాడుతున్న అద్దంకి వైఎస్సార్ సీపీ అభ్యర్థి హనిమిరెడ్డి

- ఇంటింటి ప్రచారంలో అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి
- ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మొద్దు


అభివాదం చేస్తున్న పానెం చిన హనిమిరెడ్డి

అద్దంకి: సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు చేసే విధంగా పరిపాలిస్తున్న వైఎస్సార్ సీపీ వైపే జనం ఉన్నారని.. ఆ పార్టీ అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం రాత్రి మండలంలోని ధేనువకొండ గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన హనిమిరెడ్డికి మహిళలు పూలతో స్వాగతం పలికారు. దానిలో భాగంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి వారితో ముచ్చటించి జగన్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించారు. చిన్న పెద్ద, వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి జనంలో వస్తున్న ఆదరణ చూసి టీడీపీ ఎమ్మెల్యే బిత్తరపోతున్నాడన్నారు. ఎలాగైనా ఆదరణను తగ్గించాలనే ధోరణితో ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకుని విష ప్రచారం చేయిస్తుందని ఆరోపించారు.

దుష్ట పన్నాగాలు పన్నుతున్న టీడీపీ..

ప్రజలంతా గమనిస్తున్నారని, తనను అభ్యర్థిగా ప్రకటించిన దగ్గర నుంచి ప్రతిపక్షం గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయన్నారు. సునాయాసంగా గెలుస్తామని చెప్పుకుంటున్న పత్యర్థులు నేడు అద్దంకిలో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించబోతోందని తెలుసుకుని, దుష్టపన్నాగాలు పన్నుతోందన్నారు. ఎవరు ఎన్ని మాయమాటలు చెప్పినా రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించబోతోందన్నారు. అద్దంకిలో తాను గెలిచి అసెంబ్లీకి వెళ్లడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందుకు మేమంతా సిద్ధమని, నేను అద్దంకిలోనే ఉంటానన్నారు. తనకు అండగా నిలిచిన ప్రజలకు సేవ చేస్తానన్నారు. పదవిలో ఉన్నా లేకున్నా సేవలు కొనసాగుతాయన్నారు. ఈప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, మండల కన్వీనర్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామిరెడ్డి ఆదిరెడ్డి, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పర్చూరులో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేస్తాం

- పార్టీలోకి వెల్లువలా టీడీపీ నాయకులు
- ఆహ్వానించిన పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ


కడవకుదురు టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించిన పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ

చినగంజాం: సీఎం జగన్ మోహన్‌రెడ్డి చేసిన పాలనకు ఆకర్షితులై టీడీపీ నాయకులు, కార్యకర్తలు వెల్లువలా వచ్చి చేరుతున్నారని.. త్వరలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేస్తామని పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ పేర్కొన్నారు. గురువారం చినగంజాం, మార్టూరు నుంచి 50 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో బాలాజీ ఆధ్వర్యంలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ప్రతి ఇంటిని చేరాయన్నారు. కనుక బడుగు, బలహీన అన్ని వర్గాలు వైఎస్సార్ సీపీకి మద్దతు ఇస్తున్నాయన్నారు. మండలం కడవకుదురు గ్రామంలోని టీడీపీకి చెందిన 20 బీసీ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు మండల పార్టీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి, గ్రామ కన్వీనర్ సందు రవితేజ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీ కార్యకర్తలు కోట సుబ్బారావు, నక్కల యానాది, నక్కల సుబ్బారావు, పైడి ఏసు, కొండేపి శ్రీను, షేక్ షఫీ,సుబ్బారావు, అనంత శ్రీను, పేరాబత్తుల శ్రీను, నాగిరెడ్డి వెంకయ్య, తోటమధు, తోట యానాది తదితరులు వారి కుటుంబాలతో పార్టీలో చేరారు.

- పర్చూరు మండలం పోతుకట్ల గ్రామ టీడీపీ నాయకులు విన్నకోట సాయి, నక్కా తిన్న కోటేశ్వరరావు, గండికోట నాగరాజు, గండికోట శ్రీను, గండికోట పుల్లయ్య, జంపాల శ్రీను, నక్కా వెంకటేశ్వర్లు, గండికోట నరసింహరావు, యారమాల పరిశుద్ధరావు, గండికోట కృష్ణారావు, తండిశెట్టి రామకృష్ణ, బండిగల మోషే, జెట్టి కృష్ణ, ఆనందరావులు వైఎస్సార్‌సీ పీలో చేరారు.

మార్టూరులో టీడీపీ నుంచి 30 కుటుంబాలు చేరిక..

మార్టూరు: స్థానిక ఆర్జేడీ కాలనీకి చెందిన 30 ఎస్టీ కుటుంబాలకు చెందినవారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక బీసీ నాయకుడు అడక గంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో చేరారు. అభ్యర్థి బాలాజీ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి వచ్చే ఎన్నికలలో పార్టీని మంచి మెజారిటీతో గెలిపించాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు దేవరకొండ మురళి, మూకర పోతురాజు, పాలపర్తి శ్రీను, రాయపాటి సుందరరావు, ఖాజావలి, కుంభ బసవయ్య, కుంభా గోపి, దేవరకొండ చంద్రం, బాబు, దేవరకొండ వెంకటేశ్వర్లు, మూకర ఆదినారాయణరావు తదితరులు ఉన్నారు. స్థానిక బలరాం కాలనీకి చెందిన కాపు నాయకుడు అంకిరెడ్డి అర్జునరావు నాయుడు కూడా చేరారు.


టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన మార్టూరు నాయకులు

ఎంపీ సురేష్‌ను కలిసిన నాయకులు


ఎంపీ సురేష్‌ను కలిసిన ఉపసర్పంచ్, స్థానిక నేతలు

బల్లికురవ: బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌ను గురువారం మండలంలోని కూకట్లపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ సురభి మేరిబాబు స్థానిక నేతలతో కలిసి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో బడుగు బలహీనవర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని తనను రెండో సారిగా ఎంపీగా పోటిచేసే అవకాశం కల్పించిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఎంపీని ఆయన స్వగ్రామం ఉద్దండరాయుని పాలెంలో కలిసిన వారిలో ఉపసర్పంచ్‌తో పాటు సురభి ప్రభాకర్, నాగయ్య, వేల్పుల యర్రకోటయ్య, జంద్రాజుపల్లి డేవిడ్, మురికిపూడి యాకోబు తదితరులు ఉన్నారు.

జ్యోతిరావ్ పూలే చిరస్మరణీయుడు


పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వెంకటేష్, నాయకులు


అద్దంకిలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


జే.పంగులూరులో పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

- ఘనంగా పూలే జయంతి

చీరాల/చీరాల రూరల్: మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని.. ఆయన చిరస్మణయుడని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లోని పూలే విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, పలు బీసీ, ప్రజాసంఘాల నాయకులు పలూమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ పీడిత వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలు అజరామరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ జైసన్‌బాబు, పలు విభాగాల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. చీరాలలో బీఎస్పీ ఆధ్వర్యంలో చీరాల, వాకావారిపాలెం, తోటవారిపాలెం పూలే విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంగీతరావు, కె. పుల్లయ్య, చంటి, వంశీ, శివ ప్రసాద్, అర్జునరావు, సుధాకర్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

- చీరాల న్యాయవాదుల సంఘ ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి న్యాయవాదుల సంఘం ప్రతినిధులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. రమేష్‌బాబు, చాటరాజుపల్లి మస్తాన్‌రావు, నాశిన రామ కోటేశ్వరరావు, మోపూరు తారక రామారావు, ఆసాది సతీష్ రెడ్డి, ఆలూరి మణినాగ శయన, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి/అద్దంకి రూరల్: మహాత్మా జ్యోతి రావు పూలే ఆదర్శప్రాయుడని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు పానెం నరసింహారెడ్డి అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంయలో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మేశ్, కౌన్సిలర్‌లు, సొసైటీ అధ్యక్షుడు, కార్పొరేషన్ డైరక్టర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

- ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్‌వద్ద గురువారం ఉద్యోగ సంఘాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జ్యోతీరావ్ పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.
- మాల మహానాడు అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడు అంకం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పూలేకు నివాళులర్పించారు. కార్యక్రమంలో స్వర్ణవంశీకృష్ణ, నూతలపాటి హనుమంరావు, ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిన్ యూనియన్ అధ్యక్షుడు నక్కా కాంతారావు, ఎర్రయోతు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.
- **జే.పంగులూరు:** మండల వైఎస్సార్ సీపీ పార్టీ ఇన్‌చార్జ్ బిజ్జం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రేణింగవరం వైఎస్సార్ సీపీ పార్టీ కార్యలయంలో పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు సందిపోగు రవీంద్ర, రేణింగవరం గ్రామ సర్పంచ్ భూమా హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసి నన్నే సాహెబ్, జాన్, మట్టకోయ ఆదాం,గొట్టిపాటి నరేంద్ర, వెంకట్రామిరెడ్డి, రవి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమ పథకాలు

- జోరుగా పార్టీ శ్రేణుల ప్రచారాలు
- ప్రజల నుంచి ఊహించని స్పందన
- ఓటు ఫ్యాన్‌కే అంటున్న ప్రజానీకం


అద్దంకి8వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నరసింహారెడ్డి


పర్చూరు అంబేద్కర్ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయికులు

అద్దంకి రూరల్/జే పంగులూరు: వైఎస్సార్ సీపీ గెలుపుతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని వైఎస్సార్ సీపీ అద్దంకి రూరల్ ఇన్‌చార్జి పానెం శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చినకొత్తపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ జగనన్న పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ప్రజలను అడిగి తెలుసుకుని పథకాలను వివరించారు. రాబోయో ఎన్నికల్లో అద్దంకి ఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

- రానున్న ఎన్నికల్లో అద్దంకిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరటం ఖాయమని అద్దంకి వైఎస్సార్ సీపీ నాయకుడు నరసింహారెడ్డి అన్నారు. గురువారం రాత్రి అద్దంకిలోని 8వ వార్డులోని రామకృష్ణాపురం, శ్రీరామ్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ అనంతలక్ష్మీ, వార్డు కౌన్సిలర్ మేడం రమణగోపాల్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.
- సీఎం జగన్ పాలనలో అర్హులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాయని ఎంపీపీ తేళ్ల నాగమ్మ, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జం శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని బూదవాడలో గురువారం ఎన్నికల ప్రచారం గ్రామ ఉపసర్పంచ్ గాదే బ్రహ్మరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇస్తర్ల మార్తమ్మ, గ్రామ వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్చూరులో విస్తృత ప్రచారం..

పర్చూరు (చినగంజాం): సార్వత్రిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పర్చూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం ఇంటింటికి పర్యటిస్తూ ప్రచారం నిర్వహించారు. సీఎంగా వైఎస్ జగన్ మోహనరెడ్డిని, పర్చూరు అసెంబ్లీ అభ్యర్థిగా యడం బాలాజీని, పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించు కోవాలని వారు ఇంటింటికి తిరిగి ఓటర్లను చైతన్యపరచారు. ఇందులో భాగంగా ఇందిరా కాలనీ, అంబేడ్కర్ నగర్, నెహ్రూ కాలనీలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కోట శ్రీనివాసరావు, గాదె సురేష్, ఆకుల హేమంత్, లంకా శివ, మల్లా శ్రీనివాసరావు, ఒగ్గిశెట్టి ప్రసాద్, తులసి నాగమణి, కంచెనపల్లి రమేష్, గేరా స్వరాజ్‌కుమార్, అఫ్సానా భాను తదితరులు పాల్గొన్నారు.


బూదవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


చినకొత్తపల్లిలో ఇంటింటా సంక్షేమ పథకాలు వివరిస్తున్న పానెం శ్రీనివాసరెడ్డి

వలంటీర్ల రాజీనామా


రాజీనామా పత్రాలను పంచాయతీ సెక్రటరీకి అందిస్తున్న వలంటీర్లు

చీరాల: మండలంలోని దేవాంగపురి పంచాయితీలో పనిచేస్తున్న ఐదుగురు వలంటీర్లు గొట్టిపాటి లక్ష్మీనారాయణ, పింజల శివప్రసాద్, మేకల మల్లికార్జునరావు, మంకెన హానెస్ట్, షేక్ సంధానిలు గురువారం రాజీనామా చేశారు. ఎన్నికలలో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలనే సంకల్పంతో తాము రాజీనామా చేసినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎమ్మెల్యే కరణం వెంకటేష్ గెలుపుకు కృషి చేస్తామన్నారు. రాజీనామా లేఖలను పంచాయితీ సెక్రటరీ, ఈవోఆర్డీ మురళీ బాపూజీకి అందించారు.

విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు అవసరం

జే.పంగులూరు: విద్యార్థుల్లో పుస్తకాలు చదివేందుకు ఎక్కువ ఆశక్తి కనపరిచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యావేత్త పేర్ని విరనారాయణ అన్నారు. మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పేర్ని సుబ్బయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో జరిగిన స్పెల్ బీ కాంటెస్ట్ పోటీల విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. రేణింగవరం పాఠశాల విద్యార్థులు ఉదయ్, లోకేషలు ప్రథమ స్థానం సాధించగా, కోటపాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు శ్రావణ్ కుమార్, హేమమశ్రీలు ద్వితీయ స్థానాన్ని, కొండమంజులూరు జిల్లా పరిషత్ విద్యార్థులు పవన్ గోపి, నవీన్‌లు తృతీయ స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధానోపాధ్యాయులు వేణుబాబు, ఉపాధ్యాయులు రామకోటి రెడ్డి, సుబ్బయ్య, శ్రీనివాసరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.